క్లుప్తంగా

నేటి నుంచి ఉలవల పంపిణీ

పెద్దతిప్పసముద్రం: ఖరీఫ్ సీజన్‌లో భాగంగా మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో శుక్రవారం నుంచి ఉలవలు పంపిణీ చేస్తామని ఏఓ ప్రేమలత అన్నారు. 80 శాతం ప్రభుత్వ సబ్సిడీతో వీటిని అందజేస్తామన్నారు. వేరుశనగ సాగుకు అవసరమయ్యేలా ఈ ఏడాది వర్షాలు సక్రమంగా కురవనందున రైతులు ప్రత్యామ్నాయ పంటగా ఉలవ సాగు చేసుకోవాలని సూచించారు.

నేడు మండల సమావేశం

పెద్దమండ్యం : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక అధ్యక్షతన జరగుతుందని ఎంపీడీఓ శ్రీధర్‌రావు తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి హాజరవుతారని చెప్పారు. ఆయా శాఖల అధికారులు సమావేశానికి తగు వివరాలతో తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

11 నుంచి క్రీడాపోటీలు

మదనపల్లె సిటీ : మదనపల్లె మండల ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు ఈనెల 11 నుంచి 13వ తేదీ వరకు అండర్–14, 17 బాలబాలికలకు నిర్వహిస్తున్నట్లు జెడ్పీ ఉన్నత పాఠశాల పీడీ సుధాకర్ తెలిపారు. 11న ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, యోగా, షటిల్ బ్యాడ్మింటన్, 12న త్రోబాల్, అథ్లెటిక్స్, 13న జరిగే బాల్ బాడ్మింటన్, టెన్నీకాయిట్‌లు మదనపల్లె మండలం సీటీఎం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతాయన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పీలేరు : స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ నెల 19లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని, వారికి ఈ నెల 22న ఉదయం 10 గంటలకు ఒరిజనల్ సర్టిఫికెట్స్‌తో వెరిఫికేషన్స్‌కు హాజరు కావాలని కోరారు. పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు వెల్డర్ కోర్సుకు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.

శుభ కార్యాలకు స్పెషల్ సర్వీసులు

మదనపల్లె సిటీ : శుభకార్యములు, విహారయాత్రలకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నట్లు ఆర్టీసీ 1 డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి తెలిపారు. సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సులు సాధారణ చార్జీలతో కోరిన సమయంలో మంచి అనుభవం కలిగిన డ్రైవర్లను పంపిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9959225676, 7382875034 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

9న జాతీయ లోక్ అదాలత్

వాల్మీకిపురం : ఈ నెల 9వ తేదీ స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పీలేరు అదనపు జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రిమినల్, సివిల్, చెక్ బౌన్స్, ప్రామిసరీ నోట్, తదితర కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సారా విక్రేత అరెస్టు

నిమ్మనపల్లె : నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి 8 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.ఐ రామకృష్ణ తెలిపారు. గురువారం నిమ్మనపల్లె పంచాయతీ ముద్దిరెడ్డిగారిపల్లె సమీపంలో స్థానికుడైన వెంకటరమణ నాటు సారా విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకున్నామన్నారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు చెప్పారు. ఈ దాడిలో హెడ్‌కానిస్టేబుల్ రాజేష్ పాల్గొన్నారు.

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

బి.కొత్తకోట : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి చంద్రశేఖర్ హెచ్చరించారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు వెళ్లడంతో స్థానిక వ్యవసాయాధికారి ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. యూరియా బస్తా రూ.266కు మాత్రమే అమ్మాలన్నారు. రైతులు బిల్లులు తీసుకోవాలని సూచించారు.

బెట్ట నివారణకు హైడ్రోజెల్

కలికిరి : వేరుశనగ పంటలో హైడ్రోజెల్ వినియోగంతో బెట్ట పరిస్థితులను అధిగమించవచ్చని కేవీకే కో–ఆర్డినేటర్ పాండురంగ అన్నారు. వేరుశనగలో హైడ్రోజెల్ వినియోగంపై గురువారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాధారంతో సాగు చేసే వేరుశనగలో వర్షాభావం తగ్గి 35శాతం వరకు పంట దిగుబడి తగ్గుతుందని, ఇందుకు నివారణగా ఎకరానికి 5 కేజీలు వంతున హైడ్రోజెల్ వేరుశనగ పంటలో కలుపు నివారణ సమయంలోగానీ, ఎరువుతో కలిపి గానీ వేరువ్యవస్థకు దగ్గరలో వేయాలన్నారు. అనంతరం 20 మంది రైతులకు హైడ్రోజెల్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. ఆత్మ కో–ఆర్డినేటర్ రత్నప్రసాద్, కేవీకే శాస్త్రవేత్తలు పీరూ సాహెబ్, మాధురి పాల్గొన్నారు.

అందరికీ స్వచ్ఛమైన నీరు

పీలేరు: గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే తమ లక్ష్యమని పీలేరు సర్పంచ్ హబీబ్‌బాషా అన్నారు. గురువారం పట్టణంలోని పలు ఆర్వో ప్లాంట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ ఆర్వో ప్లాంట్ ద్వారా సక్రమంగా నీరు అందుతుందో, లేదో అడిగి తెలుసుకున్నారు. ఈవో ప్రసాద్‌రెడ్డి, నాయకులు ఉదయ్‌కుమార్, ఆనంద్ పాల్గొన్నారు.

గోకుల కృష్ణా..గోపాల కృష్ణా...


శ్రీకృష్ణుడి వేషధారణలోని చిన్నారులతో ఎమ్మెల్యే నవాజ్‌బాషా


గోవర్ధనగిరి శ్రీకృష్ణుడి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

- వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు
- గోపికలు, శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారులు
- గోవర్ధనగిరి అభివృద్ధికి సంపూర్ణ సహకారం
- ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె : శ్రీ కృష్ణుడి జన్మదినాన్ని వాడవాడలా గురువారం ఘనంగా జరుపుకున్నారు. మహిళలు వేకువజామునే లేచి ఇళ్లకు మామిడి తోరణాలు కట్టి... బాలకృష్ణుడికి ఆహ్వానం పలుకుతూ పాదముద్రికలు వేశారు. అలాగే తమ చిన్నారులను గోపికలు, శ్రీకృష్ణుడి వేషధారణలో అలంకరించారు. పట్టణంలోని అనపగుట్ట శ్రీవారినగర్ గోవర్ధనగిరిలోని శ్రీకృష్ణుని ఆలయంలో ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకాలు, కల్యాణోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు, వసంతోత్సవం, స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. కృష్ణ భగవానుడిని దర్శించుకునేందుకు ప్రజలు గోవర్ధనగిరికి బారులు తీరారు. శ్రీకృష్ణుడి దర్శనం అనంతరం ఎమ్మెల్యే నవాజ్‌బాషా విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని యాదవ సోదరులందరూ వైఎస్సార్ సీపీకి అండగా నిలిచారని, అందుకే వారిపై అభిమానంతో గోవర్ధనగిరి ఆలయానికి ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేగా తాను సంపూర్ణ సహకారం అందించామన్నారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి కమిటీ సభ్యులు అడిగిన మేరకు ఎంపీ నిధులు రూ.10లక్షలు మంజూరు చేయిస్తానన్నారు. అలాగే గోవర్ధనగిరికి రోడ్డు వేయించి అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. కృష్ణభగవానుడిని దర్శించుకున్న వారిలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మల్లయ్యకొండ మాజీ చైర్మన్ కనుగొండ మద్దిరెడ్డి, సర్పంచ్ చిప్పిలి చలపతి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా గోవర్ధనగిరి ఆలయకమిటీ సభ్యులు ముఖ్యఅతిథులకు ఘనంగా స్వాగతం పలికి పూజాకార్యక్రమాలు నిర్వహించి, దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయకమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ నూర్‌ఆజం, కౌన్సిలర్ మేస్త్రీ శ్రీనివాసులు, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, గుండ్లూరు రఫీ, మునిశేఖర్, ఎల్‌ఐసీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు


కదిరాయచెర్వు గ్రామంలో కృష్ణాష్టమి సందర్భంగా గోపూజ చేస్తున్న భక్తులు

కలకడ : మండలంలోని కదిరాయచెర్వు గ్రామంలో యాదవ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఉదయం ఉపవాసదీక్షలతో స్వామివారికి అభిషేకాలు, అన్నదానం, చిన్నారులచే శ్రీకృష్ణ, గోపికల నృత్యాలు, గోపూజ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారుల వేషధారణను భక్తులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో కులమతాలకు అతీతంగా అనేక మంది భక్తులు పాల్గొన్నారు.

తాగునీటి సౌకర్యానికి ఎమ్మెల్యే కృషి


చదివేవాండ్లపల్లెలో పల్లెబాట కార్యక్రమం నిర్వహిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, అధికారులు

పెద్దమండ్యం : గిరిజనతండాలలో ప్రజలకు తాగునీటి సౌకర్యంతో పాటు రాకపోకల కోసం తారురోడ్ల నిర్మాణానికి తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి కృషి చేశారని ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక, జెడ్పీటీసీ పీరమ్మ అన్నారు. మండలంలోని ముసలికుంట, రామానాయక్ తండా పంచాయతీలలో గ్రామ సర్పంచ్‌లు తిమ్మారెడ్డిగారి జయమ్మ, శిరీష ఆధ్వర్యంలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. దట్టీనాయక్‌తండా, చదివేవాండ్లపల్లె, బోయపల్లె, దామ్లానాయక్‌తండా, ముసలికుంట హరిజనవాడ, ముసలికుంట, బండకింద తండా, గోనుపోతుల తండాలలో అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. లబ్ధిదారులతో పథకాల గురించి మాట్లాడారు. అనంతరం బండకిందతండాలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను, తారురోడ్డును అధికారులతో కలిసి ప్రారంభించారు. తండాలలో గిరిజనులు ఫ్లోరైడ్ బారిన పడకుండా ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మినరల్ వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకొన్నారని అన్నారు. జరగబోయే ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని వారు కోరారు. ఎంపీడీవో శ్రీధర్‌రావు, ఎండీసీ అధ్యక్షుడు గుర్రం రమేష్, మండల పార్టీ కన్వీనర్ చాను, జేఎస్‌వీ కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, సర్పంచ్‌లు మొలక సాంబశివారెడ్డి, సోదనపల్లె బాషా, జింకా విశ్వనాథ, నాయకులు ప్రకాష్‌రెడ్డి, కేశవ, తిరుపాల్‌నాయక్, కోసూరి రామక్రిష్ణ, కో ఆప్షన్ మెంబర్ ఖాదర్‌వలీ, ఆయా శాఖల అధికారులు, వలంటీర్‌లు పాల్గొన్నారు.

పోషకాహారంతో పరిపుష్టి

కేవీపల్లె : అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేస్తున్న పోషకాహారంతో ఆరోగ్యం పరిపుష్టమవుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భారతి అన్నారు. పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా గురువారం చిన్నకమ్మపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార విలువలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్‌ను గర్భిణుల, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల ఆరోగ్యం, ఎదుగులకు ఉపయోగపడేలా పోషకాహారం ఇస్తున్నట్లు తెలిపారు.

తల్లీబిడ్డల ఆరోగ్యమే ముఖ్యం

పెద్దతిప్పసముద్రం : తల్లీ, బిడ్డల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తోందని జెడ్పీటీసీ శివన్న అన్నారు. గురువారం మండలంలోని పులికల్లులో అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన పోషణ మాసోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని కిట్లను పంపిణీ చేశారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగరత్నమ్మ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి


సంక్షేమ లబ్ధి బుక్‌లెట్‌ను లబ్ధిదారుకు అందచేస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కలికిరి : ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కోరారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని అద్దవారిపల్లి గ్రామ పంచాయతీలోని చీలావాండ్లపల్లి, కురవపల్లి, అద్దవారిపల్లి, యర్రదొడ్డిపల్లి, కొత్తపల్లి, కొత్తకురవపల్లి గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే ఇంటింటికి పర్యటించారు. నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం నుంచి ప్రతి ఇంటికి చేకూర్చిన లబ్ధి బుక్‌లెట్‌ను ఇంటింటికి అందచేసి, ఇంకా సమస్యలపై ప్రజలను ఆరా తీశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, అర్హతే ప్రామాణికంగా కుల, మత, రాజకీయాలకతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ లబ్ధి చేకూర్చారన్నారు. ఇటువంటి ప్రజా ప్రభుత్వాన్ని మళ్ళీ గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని గుర్తుచేశారు. గతంలో అధికారంలోన్న టీడీపీ నాయకులు ప్రజలను దోచుకున్నారు తప్ప ప్రజలను ఆదుకున్న పాపాన పోలేదన్నారు. జీజీఎంపి నిధుల నుంచి సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓను ఆదేశించారు. రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మెన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథరెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్‌లు గంగయ్య, వెంకటరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు సావిత్రి, మండల ప్రత్యేక ఆహ్వానితులు రత్నశేఖర్‌రెడ్డి, శివాజీ, మండల కో–ఆప్షన్ సభ్యుడు రిజ్వానుల్లా, నాయకులు పాల్గొన్నారు.

హైరిస్క్ గర్భిణులకు ప్రత్యేక వైద్యసేవలు

నిమ్మనపల్లె : హైరిస్క్ గర్భిణులను గుర్తించి ప్రత్యేక వైద్య సేవలు అందించాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ లక్ష్మి అన్నారు. మండలంలోని రాచవేటివారిపల్లెలో నిర్వహించిన 104 వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 12 వారాలలోపు గర్భిణులను క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది గుర్తించాలన్నారు. వారిలో హైరిస్క్ వున్నవారికి ఆరోగ్య సూచనలను చేయడంతోపాటు ప్రత్యేక వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలోనే కాన్పులు జరిగేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. గర్భవతుల్లో రక్తహీనత లేకుండా సరైన పోషకహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా 104 ద్వారా బీపీ,షుగర్ వ్యాధిగ్రస్తులకు గ్రామంలోనే వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. హెల్త్ సూపర్‌వైజర్ దేవకుమారి, హెల్త్ అసిస్టెంట్ కిరణ్, ఎంఎల్‌హెచ్‌పి ప్రసూన, ఎఎన్‌ఎం కవిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రశాంతంగా పండుగ చేసుకుందాం

ఆర్డీఓ ఎం.ఎస్.మురళీ


మాట్లాడుతున్న ఆర్డీఓ ఎం.ఎస్.మురళీ


మదనపల్లె : రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో వినాయకచవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆర్డీఓ ఎం.ఎస్.మురళీ, డీఎస్పీ కేశప్ప తెలిపారు. గురువారం సాయంత్రం సబ్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో వినాయకచవితి పండుగ ముందస్తు ఏర్పాట్లపై అధికారులు, శాంతి కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వినాయక మండపాలు ఏర్పాటుచేసే భక్తులు భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని సూచించారు. మండపాల నిర్వహణ, ఊరేగింపు, నిమజ్జనంకు సంబంధించి సూచనలు, సలహాలు అందజేశారు. నిర్వాహకులు మండపాల ఏర్పాటుకు ముందుగా అనుమతి తీసుకోవాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. చవితి ఉత్సవాల్లో డీజే, అసభ్యనృత్యాల ప్రదర్శనలు నిషేధమని, నిర్వాహకులు తప్పనిసరిగా మైక్ అనుమతి తీసుకోవాలన్నారు సీఐ మహబూబ్‌బాషా, తహసీల్దార్‌లు మహబూబ్‌చాంద్, దైవరాజన్, సీ.ఆర్.మంజుల పాల్గొన్నారు.

సంక్షేమ పాలనతో ప్రతి కుటుంబంలో సంతోషం


సమస్యలు తెలుసుకుంటున్న ఎంపీపీ అనసూయమ్మ, నాయకులు

తంబళ్లపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాగిస్తున్న సంక్షేమ పాలనలో ప్రతి కుటుంబంలో సంతోషం నెలకొందని ఎంపీపీ అనసూయమ్మ తెలిపారు. గురువారం ఎద్దులవారిపల్లె పంచాయతీలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆదేశాల మేరకు పల్లెబాట కార్యక్రమం జరిగింది. నాయకులతో ఇంటింటికీ వెళ్తూ ప్రజలను పలకరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. రాష్ట్ర అభివృద్ధి, నియోజకవర్గ అభివృద్ధికోసం మరోమారు సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా ద్వారకనాథరెడ్డిలను గెలిపించాలన్నారు. మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్ నరసింహారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ భార్గవ్ రెడ్డి, ఎంపీడీవో సురేంద్రనాథ్ పాల్గొన్నారు.

9న గుండెజబ్బుల వైద్యశిబిరం


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె : నియోజకవర్గంలో ఈనెల 9వతేదీ శనివారం పట్టణంలోని జెడ్పీహైస్కూల్‌లో గుండెజబ్బుల వైద్యశిబిరం ఉందని.. గుండె సంబంధిత సమస్యలు, జబ్బులతో బాధపడుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. గురువారం మున్సిపాలిటీలో సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగానే వైద్యపరీక్షలు చేయించుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. అందులో భాగంగా ఆరోగ్యశ్రీ, ఈహెచ్‌ఎస్ స్కీములో అర్హులైన కార్డియాలజీ రోగులకు బెంగళూరు వైదేహి కార్డియాలజీ సెంటర్, హాస్పిటల్ వైద్యులతో హెల్త్‌క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీల, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, రామసముద్రం వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి, సింగిల్‌విండో ప్రెసిడెంట్ కేశవరెడ్డి పాల్గొన్నారు.

ఆర్వో ప్లాంటును సద్వినియోగం చేసుకోవాలి

పట్టణంలోని 8వవార్డులో పరాస్ దుంగల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆర్వో మినరల్ వాటర్‌ప్లాంట్‌ను వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. దుంగల్‌చంద్ కుటుంబసభ్యులతో కలిసి ఎమ్మెల్యే ఆర్వో ప్లాంటును ప్రారంభించారు.

సమష్టి కృషితో ఆదాయం పెంపు

మదనపల్లె సిటీ : సమష్టి కృషితో ఆర్టీసీ ఆదాయం పెంచాలని ఆర్టీసీ 1 డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం డిపో కార్యాలయంలో ఆదర్శ ఉద్యోగులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ఉన్నతాశయంతో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారన్నారు. ట్రాఫిక్ విభాగంలో సీబీ రెడ్డి (ఏడీసీ), మెయింటెన్స్ విభాగంలో బి.మురళి (మెకానికల్), ఎస్.కె.బాషా(మెకానిక్), ఇంధనం పొదుపు చేసిన డ్రైవర్లు నాగంజి, హైదర్‌లకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

తంబళ్లపల్లె : స్థానిక టీఎన్ వెంకటసుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటీఐలో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేసేందుకు 4వ విడత దరఖాస్తులు చేసుకోవాలని టీఓ నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఫిట్టర్, సివిల్ ట్రేడ్‌లలో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 19వ తేదీలోపు ఐటీఐ కార్యాలయంలో పూర్తి వివరాలతో పేర్లు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. 22వ తేదీ అడ్మిషన్లు ఇస్తామన్నారు.

యాదవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

మదనపల్లె : యాదవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి, జనాభా ప్రాతిపదికన ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని యాదవసంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుర్లు ఆనందయాదవ్ కోరారు. అధికసంఖ్యలో యాదవులకు సీట్లు కేటాయించిన రాజకీయపార్టీలకు తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా పట్టణంలోని మల్లికార్జున సర్కిల్‌లోని యాదవసంఘం కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందయాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్యలో జనాభా కలిగిన యాదవులను రాష్ట్రంలోని రాజకీయపార్టీలు గుర్తించడం లేదన్నారు. యాదవులకు ఎంపీ, ఎమ్మెల్యే సీట్లను ఏ రాజకీయ పార్టీ కేటాయించి ప్రాధాన్యత కల్పిస్తుందో వారికి బేషరతుగా రాష్ట్రవ్యాప్తంగా యాదవులు సంపూర్ణ మద్దతు తెలుపుతారన్నారు. యాదవసంఘం నాయకులు మజ్జిగగోపాల్‌యాదవ్, యాదవసంఘం నాయకులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

పీలేరురూరల్ : మేలైన యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.చంద్రానాయక్ అన్నారు. గురువారం మండలంలోని కావలిపల్లె పంచాయతీ ఎంసీపాళెం వద్ద వేరుశెనగ గ్యాప్ పొలంబడి క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ సాగులో విత్తనశుద్ధి, అంతర పంట, రక్షక పంట (జొన్న), ఎరపంట (ఆముదం) విత్తుకొని సాగు చేయాలన్నారు. ఖర్చు తగ్గించుకునేలా అవసరమైన మోతాదులో ఎరువులు, పురుగు మందులు వాడుకోవాలని సూచించారు. మండలంలోని తలపులలో సాగు చేసిన ఎర్రచందనం, అల్లనేరేడు, సీతాఫలం, ఎంఎస్‌ఆర్ గోల్డ్ పంటలను పరిశీలించారు. ఏడీఏలు వైవి. రమణరావు, శ్రీకాంత్, ఏవోలు రమాదేవి, షణ్ముగం, కరుణాకర్‌రెడ్డి, ఏఈవోలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకు మద్దతివ్వాలి

కలికిరి : ఎస్సీ వర్గీకరణ చట్టబద్దతకు మద్దతివ్వాలని ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ నేతలు పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని గురువారం కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ నెల 18 నుంచి జరుగనున్న పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టబద్దతకు వైఎస్సార్‌సీపీ తరపున మద్దుతిచ్చేలా ఎమ్మెల్యే తన వంతు కృషి చేయాలని కోరారు. ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ నేతలు వెంకటేష్, వెంకటరమణ, చరణ్, భాస్కర్, చందు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని వృద్ధురాలికి గాయాలు

మదనపల్లె: ట్రాక్టర్ ఢీకొని వృద్ధురాలు గాయపడిన సంఘటన చౌడేపల్లె మండలంలో జరిగింది. కొలిమిపల్లెకు చెందిన శ్రీరాములు భార్య ఈ.సావిత్రమ్మ(61) గ్రామంలోని రోడ్డుపక్కనున్న దుకాణం వద్ద ఉండగా అటువైపు వచ్చిన ట్రాక్టర్ ఆమెను ఢీకొనింది. ప్రమాదంలో ఆమె తీవ్రంగా గాయపడగా కుటుంబసభ్యులు మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. చౌడేపల్లె పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

పెద్దతిప్పసముద్రం : సీఎం జగనన్న పాలనలో పార్టీలకతీతంగా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని ప్రజా ప్రతినిధులు, నాయకులు మహమూద్, సుబ్బరాం, శివన్న, డ్రిప్ రమణ అన్నారు. గురువారం మండల స్థాయి అధికారులతో కలసి ప్రజా ప్రతినిధులు మండలంలోని పులికల్లు పంచాయతీలో పల్లెబాట కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిని క్షుణ్ణంగా వివరించారు. ఎంపీడీఓ గిరిధర్‌రెడ్డి,ఏఓ ప్రేమలత, ఏఈఉ ఉత్తన్న, నిరంజన్, ఏపీఎం శ్రీనివాసులు, సూపర్‌వైజర్ ననాగరత్నమ్మతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు గిరీష్,ఉత్తన్న, రాజన్న, రాజశేఖర్, మధు, మంజు, మహేష్, రమణారెడ్డి పాల్గొన్నారు.

పల్లె బాటలో పలకరింపులు

కురబలకోట : కురబలకోట మండలంలో పల్లె బాట కార్యక్రమం ఆత్మీయ పలకరింపులతో కొనసాగుతోంది. గురువారం నందిరెడ్డిగారిపల్లె సచివాలయ పరిధిలోని గౌనివారిపల్లె, తుంగావారిపల్లె, చేనేతనగర్ తదితర గ్రామాల్లో జెడ్పీటీసీ బైసాని జ్యోతి, ఎంపీపీ బి. దస్తగిరి ఆధ్వర్యంలో పల్లె బాట నిర్వహించారు. బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, ఎంజి భూదేవి, సర్పంచ్ షాహిదా, గ్రామ ఇన్‌చార్జి మదార్ సాబ్, ఉప సర్పంచ్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ దాడుల్లో రేషన్‌బియ్యం స్వాధీనం

మదనపల్లె : మండలంలోని తట్టివారిపల్లె తరిగొండ వెంగమాంబసర్కిల్‌లో గురువారం విజిలెన్స్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో 185 క్వింటాళ్ల రేషన్‌బియ్యంను స్వాధీనం చేసుకుని లారీని సీజ్ చేసినట్లు ఎస్ఐ రెడ్డెప్ప తెలిపారు. కడప రీజనల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ షేక్‌మాసూంబాషా ఆదేశాలతో కడప విజిలెన్స్ అధికారులు, స్థానిక సివిల్‌సప్లయిస్ డీటీతో కలిసి గురువారం వెంగమాంబ సర్కిల్‌లో వాహన తనిఖీలు నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా 185 క్వింటాళ్ల రేషన్‌బియ్యం తరలిస్తున్నట్లుగా గుర్తించి డ్రైవర్ షేక్ గౌస్ మొహిద్దీన్, క్లీనర్ షేక్ మక్బూల్‌లను అరెస్ట్ చేసి విచారించామని తెలిపారు. దీంతో లారీని సీజ్ చేసి, రూ.13లక్షల49వేల250 విలువచేసే 185 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని జప్తు చేసి మదనపల్లె ఎంఎల్ఎస్ పాయింట్‌కు అప్పగించామన్నారు. తనిఖీల్లో విజిలెన్స్ కానిస్టేబుల్ సుదర్శన్‌రెడ్డి, సీఎస్‌డీటీ రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.